తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
9 జూన్ 2026
పేజీలు : 08



- అడిగిన అన్ని నిధులు శేరిలింగంపల్లికి తప్పకుండా ఇస్తా
- కిషన్ రెడ్డి.. కెసిఆర్ రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడం సరైనది కాదు
- రానున్న 24 నెలలు 18 గంటలు పనిచేసి రాష్ట్ర అభివృద్ధికి అంకితం అవుతా... : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



# తెలంగాణ రాష్ట్రం దేశంలో నం.1

## శేరిలింగంపల్లికి ఎన్నో నిధులు ఇచ్చా... ప్రస్తుత శంకుస్థాపనలను ఆరు నెలల్లో పూర్తి చేయండి

శేరిలింగంపల్లి హైదరాబాద్ మహా నగరానికి ఎంతో కీలకమైన ప్రాంతమని, ఇక్కడ రాష్ట్ర అభివృద్ధి ఫలాలు కనిపించడంతోపాటు దేశ సంస్కృతి కూడా ప్రతిబింబిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శేరిలింగంపల్లి పరిధిలో దాదాపు 2 వేల కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తదితరులతో కలిసి సోమవారం ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన గావించారు.



## పోక్సో కేసులో నిందితుడికి 10 సంవత్సరాల కఠిన జైలు శిక్ష

- చిన్నారిలపై లైంగిక దుర్వినియోగానికి తీవ్రమైన శిక్ష
- బాధితురాలికి రూ.1 లక్ష పరిహారం మంజూరు
- పోలీసుల దర్యాప్తు, సాక్ష్యాలు కీలకం



లోపలి పేజీలో



## చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవు

- భూ వివాదం పేరుతో అరాచకం చేస్తే ఉక్కుపాదం
- గచ్చిబౌలిలో 11 మంది అదుపులో
- నలుగురిపై గతంలో కేసులు

భూ వివాదం పేరుతో కొందరు అరాచక శక్తులు గచ్చిబౌలిలో దౌర్జన్యం చేస్తుంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని శేరిలింగంపల్లి డిసిపి సి. హెచ్. శ్రీనివాస్ హెచ్చరించారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని నానక్ రామ్ గూడాలో జన చైతన్య కంపెనీ సంబంధిత ప్రైవేటు స్థలంలో 11 మంది ప్రజలను భయపెడుతూ అరాచకం చేస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.
*శేరిలింగంపల్లి, జూన్ 08 (జనంసాక్షి):*



## దొంగ ఓట్లతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

- ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయం
- సభ్యత్వ నమోదు, బోగస్ ఓట్ల తొలగింపులో పకడ్బందీ
- త్వరలో పార్టీ కమిటీలు ఏర్పాటు చేస్తాం

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నోటిఫికేషన్ ఏ క్షణంలోనైనా వచ్చే అవకాశం ఉందని, దొంగ ఓట్లను తొలగించి అర్హులైన ఓట్లను నమోదు చేయించేందుకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పకడ్బందీగా వ్యవహరించాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి సూచించారు. సోమవారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్‌నగర్‌లో చేవెళ్ల నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. **మొయినాబాద్, జూన్ 08 (జనంసాక్షి):**

## కమ్యూనికేషన్ వ్యవస్థల అభివృద్ధిలో యాంటెన్నా టెక్నాలజీల పాత్ర కీలకం

- ఉస్మానియా యూనివర్సిటీలో అంతర్జాతీయ సదస్సు ప్రారంభం
- 6జీ, అధునాతన యాంటెన్నా రూపకల్పనపై ప్రముఖుల ఉపన్యాసాలు
- విద్యార్థులు, పరిశోధకులకు అపూర్వ అవకాశం




## ధరణి, మల్లికార్జున నగర్ కాలనీల్లో తాగునీటి కష్టాలు

- పైప్‌లైన్‌లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి
- ఉప్పల్ జోన్ హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి ఈడీ పంకజ్‌కు వినతి
- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీవాసులు



# గర్భిణీ స్త్రీల ఆరోగ్యం,శిశు సంక్షేమం ప్రతి కుటుంబానికి ఎంతో ముఖ్యం

- గర్భిణీ స్త్రీలకు విజయలక్ష్మి మాతృ శక్తి శ్రీమంత కానుక.
- ఫౌండేషన్ చేర్మెన్ విజయక్క
- దేవనూర్ సర్పంచ్ రేణుకాదేవి కిషన్ రావు.



**తాండూరు జూన్ 8(జనంసాక్షి)** గర్భిణీ స్త్రీల ఆరోగ్యం,శిశు సంక్షేమం ప్రతి కుటుంబానికి ఎంతో ముఖ్యమని ఫౌండేషన్ చైర్పర్సన్ విజయక్క వేల్లడించారు.యాలాల మండల పరిధిలోని దేవనూర్ గ్రామంలో సోమవారం కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు "విజయలక్ష్మి మాతృ శక్తి శ్రీమంత కానుక పేరుతో కిట్టు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలో గడపకు చేరుకుని గర్భిణీ స్త్రీలకు చీరలు,సారెలు అవసరమైన వస్తువులతో కూడిన కానుకలను సోదరీభావంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి కంజర్ల విజయలక్ష్మి యాదవ్ పాల్గొని గర్భిణీ స్త్రీలకు సీమంత కానుక అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల ఆరోగ్యం,శిశు సంక్షేమం ప్రతి కుటుంబానికి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీలకు అవసరమైన సహాయం అందించేందుకు ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.ఈ సేవా కార్యక్రమాన్ని దేవనూర్ సర్పంచ్ రేణుక దేవి కిషన్ రావు ,అక్బర్ బాబా,మాజీ ఎంపీటీసీ మంత్రి వెంకటయ్య, వార్డు సభ్యులు ,మెట్లీ కృష్ణ స్థానిక మహిళలు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవనూర్ గ్రామ పెద్దలు,ఆశ కార్యకర్తలు సభ్యులు,అంగన్వాడి టీచర్‌లు , ఫౌండేషన్ క్రాంతి అనిల్ కుమార్ గౌడ్ ప్రకాష్ గౌడ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి

- రీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలి
- చీమలదరి సర్పంచ్ కల్పన హరీష్ కుమార్ రెడ్డి




**మోమిన్ పేట జూన్ 08 ( జనం సాక్షి)** గ్రామంలో ప్రతి ఇంటింటికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని భూగర్భ జిల్లాలో అడుగంటకుండా జాగ్రత్తలు పాటించాలని చీమల దరి గ్రామ సర్పంచ్ కల్పన హరీష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం చీమల దరి గ్రామంలో వార్డు సభ్యుల గ్రామస్తుల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు అదే విధంగా త్వరలో రాబోయే వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు, గ్రామంలోని రైతులందరూ కూరగాయ పంటలు పండ్ల తోటలు పెంపకంపై దృష్టి సారించి అధిక దిగుబడులు పొందాలని ఆమె సూచించారు, ప్రభుత్వం అందుకే ప్రజా సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు, వార్డు సభ్యుల మండల స్థాయి అధికారులు సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పరుస్తానని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి అక్షిత రెడ్డి ,గ్రామ ఉపసర్పంచ్ రామ్ చంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి భరత్ కుమార్, వార్డు సభ్యులు నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీరప్పగడ్డ డివిజన్‌లో పారిశుద్ధ్య సమస్యలపై ప్రజావాణిలో ఫిర్యాదు

- ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న అధికారుల నిర్లక్ష్యం
- తక్షణ చర్యలు తీసుకోవాలని రాచకొండ శివ కుమార్ డిమాండ్



**ఉప్పల్ జూన్ 08 ( జనం సాక్షి ):** ఉప్పల్ జోనల్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బీరప్పగడ్డ డివిజన్‌లో నెలకొన్న తీవ్ర పారిశుద్ధ్య సమస్యలపై బీజేపీ యువ నాయకుడు, బీరప్పగడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాచకొండ శివ కుమార్ అధికారులకు ఫిర్యాదు చేశారు. డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో సకాలంలో చెత్త తొలగింపు జరగకపోవడం, వీధుల పరిశుభ్రత లోపించడం, డ్రైనేజీల నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. పారిశుద్ధ్య లోపాల కారణంగా దోమల వ్యాప్తి పెరిగి ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని, కాలనీల్లో ప్రతిరోజూ స్వీపింగ్ పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే చెత్త సేకరణను క్రమబద్ధీకరించి, పారిశుద్ధ్య సిబ్బంది పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాచకొండ శివ కుమార్ మాట్లాడుతూ, "ప్రజల సమస్యల పరిష్కారమే మా ప్రధాన లక్ష్యం. బీరప్పగడ్డ ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం అధికారుల బాధ్యత. ప్రజల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోము. సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే వరకు ప్రజల తరఫున నిరంతరం పోరాటం కొనసాగిస్తాం" అని అన్నారు. ప్రజల తరఫున సమర్పించిన వినతిపత్రంపై అధికారులు సానుకూలంగా స్పందించి, సమస్యలను పరిశీలించి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, దిగంబర్, దత్తా, కార్తిక్ రాజ్ తదితరులు, కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు మరియు స్థానిక ప్రజలు పాల్గొని బీరప్పగడ్డ ప్రాంతంలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలపై అధికారులకు వినతిపత్రం అందజేశారు.

# ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి



**మోమిన్ పేట జూన్ 08 ( జనం సాక్షి)** ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని బూరుగుపల్లి గ్రామ సర్పంచ్ పట్లోళ్ల వరప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం బూరుగుపల్లి గ్రామంలో నగరంలోని మమతా హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, రోగాల బారిన పడి ఇబ్బందుల పాలు కాకూడదు అనే ఉద్దేశంతో ముందస్తుగా ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు. వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మమత ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రాజేష్ , బిందుప్రియ, వైద్య ఆరోగ్య సిబ్బంది ఆనందరావు, స్రవంతి, ఫీల్డ్ అసిస్టెంట్ నాగేందర్, గ్రామ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మృగశిర కార్తె ప్రారంభం

## రైతన్నలకు సీఈఓ శ్రీనివాస్ రెడ్డి శుభాకాంక్షలు



**తాండూరు జూన్ 8(జనంసాక్షి)** వానమ్మ రాకను స్వాగతిస్తూ మృగశిర కార్తె ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆర్బిఓఎల్ సీఈఓ బయ్యని శ్రీనివాస్ రెడ్డి రైతన్నలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ వానమ్మకు స్వాగతం పలుకుతూ వర్షాలు బాగా పడి, పంటలు బాగా పండి రైతన్నలు సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. రైతన్నలందరికీ మృగశిర కార్తె శుభాకాంక్షలు అని తెలిపారు. తెలుగు పంచాంగం ప్రకారం మృగశిర కార్తెతో నైరుతి రుతుపవనాలు చురుగ్గా మారతాయి. రైతులు ఈ కార్తెను వ్యవసాయ సీజన్‌కు నాందిగా భావిస్తారు. విత్తనాలు చల్లడం, దుక్కి దున్నడం వంటి పనులు ఈ సమయంలోనే మొదలవుతాయి.సకాలంలో వర్షాలు కురిసి, పంట దిగుబడులు పెరగాలని, రైతు కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని పలువురు వ్యవసాయ నిపుణులు కూడా ఆకాంక్షించారు.

## తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**తాండూరు జూన్ 8(జనంసాక్షి)** తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం హైదరాబాద్‌లోని మణికొండలో గల ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్, అధ్యక్షులు రవీందర్ రెడ్డి, భాణాపూర్ మాజీ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ గోపాల్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు నాయక్, జర్పుల గోపాల్ నాయక్, పిట్ల నర్సింహులు, హరీష్ కుమార్ తదితరులు రోహిత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు రోహిత్ రెడ్డికి పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే వార్డుల అభివృద్ధి

## మున్సిపల్ చైర్పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్ రెడ్డి



**తాండూరు జూన్ 8(జనంసాక్షి)** ప్రజల భాగస్వామ్యంతోనే వార్డుల అభివృద్ధి సాధ్యమని మున్సిపల్ చైర్పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్ రెడ్డి పేర్కొన్నారు.పట్టణ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ చైర్మన్ పట్లోళ్ల నీరజా బల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ, వార్డుల్లోని సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి ఈ ప్రణాళిక ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే వార్డుల అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రత్యేకంగా పాల్గొని, పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ మరియు ప్రజల రక్షణకు సంబంధించిన పలు సూచనలు చేశారు. అలాగే ఆయా వార్డుల నారా శ్రీలత పాల్గొని తమ పరిధిలోని సమస్యలను, చేపట్టాల్సిన అభివృద్ధి పనులను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలి

- చట్టసభల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి
- ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల

**చేవెళ్ల , జూన్ 08 (జనంసాక్షి)** మహిళలు ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి, చట్టసభల్లో మహిళలకు 50% రిజర్వేషన్ అమలు చేయాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల పేర్కొన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో చేవెళ్ల నియోజకవర్గం నాలుగో మండలాల భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) నిర్మాణ సభలు చేవెళ్ల మండల మహిళా సంఘం అధ్యక్షురాలు లలిత అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల ముఖ్యఅతిథిగా హాజరైనారు. భారత జాతీయ మహిళా సమాఖ్య జెండాను మహిళలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మహిళలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని తెలిపారు. అదేవిధంగా చట్టసభల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మహిళలకు దేశంలో రక్షణ లేకుండా పోయిందని ఎక్కడ చూసినా మహిళలపై లైంగిక దాడులు గృహహింస, వరకట్న చావులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని అన్నారు. మహిళల కోసం ఎన్ని చట్టాలు వచ్చినా మహిళలపై దాడులు మాత్రం ఆపడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందాయని దుయ్యబట్టారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిత్యవసర వస్తువుల ధరలు కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని,



పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి పేదవారి నడ్డి విడుస్తున్నాడని, అచ్చే దిన్ ఆగయా అంటే ధరల మీద ధరలు పెంచడమేన అని ప్రశ్నించారు. నాలుగు మండలాల భారత జాతీయ మహిళా సమైక్య కొత్త కమిటీలను ఎన్నుకోవడం జరిగింది చేవెళ్ల మండల అధ్యక్ష కార్యదర్శులుగా లలిత, వెంకటమ్మ, మొయినాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులుగా బాలమణి, యాదమ్మ, శంకర్పల్లి మండల అధ్యక్ష కార్యదర్శులుగా రాములమ్మ, అమృత, షాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులుగా పద్మ, నాగమల్లి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధవి, యాదమ్మ, జయమ్మ, యశోద, అంజమ్మ, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవ చేయాలి

## హనుమంతు నాయక్ బర్త్‌డే వేడుకల్లో బజారు బిక్షపతి



**ఇబ్రహీంపట్నం, జూన్ 8(జనం సాక్షి )** తెలంగాణ రాష్ట్ర గ్రూపు-1 అధికారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. హనుమంతు నాయక్‌కు సోమవారం పలువురు ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు, బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బజారు బిక్షపతి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ, హనుమంతు నాయక్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. తన ఉద్యోగ జీవితంలో ప్రజలకు మరిన్ని ఉన్నతమైన సేవలు అందించాలని ఆయన కోరారు. ఈ జన్మదిన వేడుకల కార్యక్రమంలో మిత్రులు కొట్టముల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం 17వ వార్డులో ఘనంగా 'ప్రజా ప్రణాళిక' వార్డు సభ

- సిజనల్ వ్యాధులు, ఓటరు జాబితా సవరణపై ప్రజలకు అవగాహన
- కౌన్సిలర్ మడుపు లక్ష్మమ్మ గోపాల్, వార్డు ఆఫీసర్ సాయి కృష్ణ
- వార్డు సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తాం

**ఇబ్రహీంపట్నం, జూన్ 8(జనం సాక్షి )** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో 99 రోజుల ప్రజా ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం వార్డు సభను ఘనంగా నిర్వహించారు. స్థానిక వార్డు కౌన్సిలర్ మడుపు లక్ష్మమ్మ గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు వార్డు ఆఫీసర్ సాయి కృష్ణతో పాటు వార్డు సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ మడుపు లక్ష్మమ్మ గోపాల్ మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలు ఆరోగ్య పట్ల అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం వార్డు ఆఫీసర్ సాయి కృష్ణ మాట్లాడుతూ.. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని మరియు జాబితాలో తప్పులను



సరిదిద్దుకోవాలని కోరారు. ఈ సభలో వార్డు సభ్యులు మరియు స్థానిక ప్రజలు తమ వార్డులో ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా పారిశుధ్యం (శానిటైజేషన్), తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడం, కాలువల పూడికతీత మరియు అంతర్గత రోడ్ల మరమ్మతులపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజల సమస్యలపై సానుకూలంగా స్పందించిన కౌన్సిలర్ మరియు వార్డు ఆఫీసర్.. వార్డులోని సమస్యలన్నింటినీ ప్రాధాన్యత క్రమంలో క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికతో మెరుగైన అభివృద్ధి



**పరిగి జూన్ 8 జనం సాక్షి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో నిర్వహించే కార్యక్రమంలో పరిగి పురపాలక సంఘంలో మెరుగైన అభివృద్ధి పనులు ప్రణాళికయుతంగా చేపట్టడానికి సహాయపడుతుందని పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్‌లి తెలిపారు ఈరోజు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పట్టణంలోని తాను స్వయంగా ప్రాతినిధ్యం వహిస్తున్న 16వ వార్డులో వార్డుసభనిర్వహించి ప్రణాళికలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఎస్సై మోహన కృష్ణ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో ఎస్పీ స్నేహ మిశ్రా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో లిరక్షణ నేత్రలి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు శాంతిభద్రతలను కాపాడడానికి అధికారులు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్,ఎస్ఐ మరియు ఎంఈఓ లు పాల్గొని వారి శాఖల సంబంధించి చేపడుతున్న కార్యక్రమాలను కాలనీవాసులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇతర ప్రజా ప్రతినిధులు ఆయా కాలనీవాసులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి వార్డు సభ్యుల, గ్రామస్తుల సహకారం ఎంతో అవసరం

## దేవరంపల్లి గ్రామ సర్పంచ్ ఏ అశోక్



**మోమిన్ పేట జూన్ 08 ( జనం సాక్షి)** గ్రామాభివృద్ధికి గ్రామస్తులు వార్డు సభ్యుల సహకారం ఎంతో అవసరమని దేవరంపల్లి గ్రామ సర్పంచ్ ఏ అశోక్ పేర్కొన్నారు. సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఏ అశోక్ మాట్లాడుతూ గ్రామంలో రైతులు ప్రతి ఒక్కరూ పంట మార్పిడి, సేంద్రియ ఎరువుల వాడకం, వంటివి చేపట్టి వ్యవసాయ రంగంలో లాభాల బాటలో నడవాలని రైతులనకు సూచించారు. అదేవిధంగా గ్రామంలో త్రాగునీటి కొరత నివారించడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని ఆయన అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి డాక్టర్ గీత, గ్రామ ఉపసర్పంచ్ సుభాన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఆనంద్, వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి




**పరిగి జూన్ 8 జనం సాక్షి** పరిగి పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో తెలంగాణ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా తెల్ల జొన్నల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు మద్దతు అందిస్తున్నామని అన్నారు.రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర,కొనుగోలు సదుపాయాల గురించి వివరించారు.రైతులు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ జొన్న పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. రైతుల శ్రేయస్సే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఆయన, రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలపై అధికారులకు బీజేపీ నేతల వినతి

**చేవెళ్ల, జూన్ 08 (జనంసాక్షి)** చేవెళ్ల మున్సిపల్, మండల పరిధిలోని గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీజేపీ నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, అత్తెల్లి అనంత్ రెడ్డి కోరారు. సోమవారం చేవెళ్ల ఏడీఈ సాయినాథ్‌కు, అనంతరం ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యుత్ అంతరాయాలు, తక్కువ వోల్టేజీతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఏడీఈ సాయినాథ్ సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



## అక్షరాలతో లక్షల రూపాయలు

# దోపిడీ చేస్తున్నారు

### ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి చిన్న బాబు, ఎండీ. అన్వర్




**బోడుప్పల్-జనంసాక్షి :** మేడ్చల్ జిల్లాలో, ప్రైవేట్ పాఠశాలలు.. విద్యాను వ్యాపారం చేస్తూ అక్షరాలతో లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్నారని మేడ్చల్ జిల్లాలో బీటెక్ ఫీజుల కంటే ఎల్ కే జి ఫీజులే ఎక్కువగా ఉన్నాయని, అడ్మిషన్ ఫీజు పేరుతో అయిదు వేల 20,00వేల వరకు వసూలు చేస్తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా టెక్నో, ఈ టెక్నో, ఒలంపియాడ్, వరల్డ్ అని హోర్డింగ్స్ ద్వారా విస్తృత ప్రచారం చేస్తున్న ఎందుకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదని, ఇప్పటికే అనేక పాఠశాలలో పాఠశాలల ఆవరణలోనే వచ్చే విద్యాసంవత్సరం పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అమ్ముతున్నారని, ఫీజుల నియంత్రణ లేదని మౌలిక వసతుల కల్పనలేదని, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ పాఠశాలలకు జిల్లా విద్యాశాఖ అధికారులే వత్తాసు పలుకుతున్నారు మేడ్చల్ జిల్లా లో నిబంధన విరుద్ధంగా అనుమతులు లేకుండా నిర్వహణలో ఉన్న, ఇష్టానుసారంగా ఫీజుల దోపిడీ చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకొని అనుమతి లేని పాఠశాల పేర్లు బహిర్గతం చేయాలని లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డీఈఓ ఛాంబర్ ముట్టడిస్తామని, ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి, చిన్న బాబు ,ఎండీ. అన్వర్ హెచ్చరించారు.

## ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు విజయలక్ష్మి మృతి



**బోడుప్పల్-జనంసాక్షి :** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఐద్వా (అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం) కమిటీ సభ్యురాలు కొలిపాక విజయలక్ష్మి (61) ఆదివారం రాత్రి కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె మరణవార్త తెలుసుకున్న ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఎన్. సృజనతో పాటు సీపీఎం నాయకులు చింతల యాదయ్య, కర్రె జంగయ్య, శైలజ తదితరులు మృతదేహానికి ఎర్ర జెండా కప్పి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## రహవీర్‌పై అవగాహనకు రాపిడో-మోర్త్ భాగస్వామ్యం



**ఖైరతాబాద్, జూన్ 08 (జనం సాక్షి) :** రాపిడో, మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్ పోర్ట్, హైవేస్(మోర్త్) రహవీర్ పథకంపై దేశ వ్యాప్తంగా అవగాహన పెం చేందుకు భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు రాపిడో కో ఫౌండర్ అరవింద్ సంక సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని నితిన్ గాడ్కరి, మోర్త్ సెక్రటరీ, అడిష నల్ సెక్రటరీలు మరియు అరవింద్ సంక సమక్షం లో ప్రారంభించచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 4 లక్షల మందికి పైగా రాపిడో కెప్టెన్లు ఏకకాలంలో 'రహవీర్ ప్రతిజ్ఞ' స్వీకరించి గిన్నిస్ వరల్డ్ రికార్డు నెలకొల్పినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగిన తొలి గంట(గోల్డెన్ అవర్)లో బాధితులకు సకాలం లో సహాయం అందించేలా ప్రజలను ప్రోత్సహించ డమే రహవీర్ పథకం లక్ష్యం అని తెలిపారు. రహ వీర్ పథకంపై అవగాహన కోసం రాపిడో తన టెక్నా లజీ ప్లాట్‌ఫారమ్ 400కు పైగా నగరాల్లోని కెప్టెన్ నెట్‌వర్క్‌ను వినియోగించి ఇన్-యాప్ ఎడ్యుకేష న్, సోషల్ మీడియా ప్రచారాలు, కెప్టెన్ అవుట్‌రీచ్ కార్యక్రమాలు నిర్వహించనుందని తెలిపారు.

# మొండిగౌరెల్లి గ్రామసభలో భూ నిర్వాసితుల వినతి

### ఎకరాకు 60 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్



**యాచారం, జూన్ 8(జనంసాక్షి) :** యాచారం మండలం మొండిగౌరెల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ కోలన్ రమాదేవి మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారిగా యాచారం తహసీల్దార్ అయ్యప్ప, ముఖ్య అతిథిగా సీఐ నందీశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ.. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖల అధికారులు అలర్ట్‌గా ఉండాలని, గ్రామంలోని తాగునీరు, పారిశుధ్య సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని స్పష్టం చేశారు. అనంతరం గ్రామంలోని సర్వే నెంబర్లు 19, 68, 127 లలో ప్రభుత్వం సేకరిస్తున్న దాదాపు 660 ఎకరాల పైగా భూములకు సంబంధించి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. గతంలో మార్కెట్ విలువ ?5 లక్షల 63 వేలు ఉన్నప్పుడు.. కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్, ఎమ్మెల్యే, ఆర్డీవో, తహసీల్దార్ సమక్షంలో ఎకరాకు ?30 లక్షలు, ఒక ప్లాటుతో పాటు అదనంగా మరో ప్లాటు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కానీ ప్రస్తుతం మార్కెట్ విలువ దాదాపు 11 లక్షల 20 వేలకు పెరిగినందున, నిర్వాసితులకు ఎకరాకు 60 లక్షల పరిహారంతో పాటు ఒక ప్లాటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిపై తహసీల్దార్ అయ్యప్ప స్పందిస్తూ, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఖచ్చితంగా న్యాయం జరిగేలా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. సీఐ నందీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. నేటి యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా, బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఎల్లప్పుడూ వారి ప్రవర్తనపై ఒక కన్నేసి ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బడే కుమార్, వార్డు సభ్యులు, వివిధ విభాగాల అధికారులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి




**చేవెళ్ల, జూన్ 08 (జనంసాక్షి) :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించా లని చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపల్లి 11వ వార్డులో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం సందర్భంగా వార్డు సభ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ పద్మావతి, హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాకాల సన్నద్ధత, సురక్షిత తాగునీటి సరఫరా, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ--మన సంరక్షణ, మొక్కల పెంపకం ద్వారా వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ప్రజల భద్రత వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని గ్రామాభివృద్ధికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ బి.యాదగిరి, ఇబ్రహీంపల్లి వార్డు కౌన్సిలర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు జంగారెడ్డి, మల్లేష్, వార్డు ప్రజలు, పార్టీ నాయకులు, అధికారులు, పోలీసు శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ క్రికెట్ సంఘం అధ్యక్ష పదవిపై హైకోర్టు కీలక ఆదేశాలు




**ఉప్పల్, జూన్ 8 (జనం సాక్షి):** ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియాన్ని కేంద్రంగా చేసుకుని కార్యకలాపాలు నిర్వహిస్తున్న హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) అధ్యక్ష పదవికి సంబంధించిన వివాదంపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. అంబుడ్స్‌మన్ ఆదేశాల ఆధారంగా అమర్‌నాథ్‌ను హెచ్‌సీఏ అధ్యక్షుడిగా నియమించడం చెల్లదని స్పష్టం చేసిన హైకోర్టు, ఆ నియామకాన్ని రద్దు చేసింది. కోర్టు ఆదేశాల మేరకు అమర్‌నాథ్ వెంటనే అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకోవాల్సి ఉంటుంది. అలాగే సంఘానికి కొత్త అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించాలని హైకోర్టు స్పష్టం చేసింది. సంఘ రాజ్యాంగం, నిబంధనలకు అనుగుణంగా సభ్యులందరి సమక్షంలో ఎన్నికలు నిర్వహించి కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవాలని పేర్కొంది. ఈ ఎన్నికల ప్రక్రియను నిర్వహించే బాధ్యతను హెచ్‌సీఏ కార్యదర్శి జీవన్ రెడ్డికి అప్పగించింది. ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయడంతో పాటు సభ్యులకు ముందస్తు సమాచారం అందించి, ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించింది. అధ్యక్ష పదవి భర్తీ విషయంలో అంబుడ్స్‌మన్ అధికారాలు, సంఘ నిబంధనలు, ఎన్నికల విధానంపై సమగ్రంగా పరిశీలించిన అనంతరం హైకోర్టు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సంఘంలో అత్యున్నత పదవుల నియామకాలు, ఎన్నికలు తప్పనిసరిగా నిబంధనల ప్రకారమే జరగాలని కోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు తాజా తీర్పుతో హెచ్‌సీఏలో నెలకొన్న అధ్యక్ష పదవి వివాదానికి కీలక మలుపు తిరిగింది. త్వరలో ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించి కొత్త అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉందని క్రీడా వర్గాలు భావిస్తున్నాయి. ఉప్పల్‌లోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియాన్ని కేంద్రంగా చేసుకుని కార్యకలాపాలు నిర్వహిస్తున్న హెచ్‌సీఏలో చోటుచేసుకున్న ఈ పరిణామం రాష్ట్ర క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. హైకోర్టు తీర్పుతో సంఘ పాలనలో పారదర్శకత పెరగడంతో పాటు భవిష్యత్తులో ఎన్నికల ప్రక్రియ మరింత నిబంధనాబద్ధంగా సాగేందుకు మార్గం సుగమమవుతుందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# జిహెచ్ఎంసి కార్మికుల సమస్యలను పరిష్కరించండి : ఆలేటి ఎల్లయ్య

**హయత్ నగర్, జూన్ 8 (జనం సాక్షి) :** ఎంఎంసీ మల్కాజ్గిరి కార్పొరేషన్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాకు కార్మికులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని జిహెచ్ఎంసి ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆలేటి ఎల్లయ్య పత్రిక ప్రకటనలో తెలియజేశారు, ఈ సందర్భంగా విలేకరులతో ఆలేటి ఎల్లయ్య మాట్లాడుతూ జిహెచ్ఎంసి కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, సూపర్వైజర్లకు 30 వేల వేతనం ఇవ్వాలి, జిహెచ్ఎంసి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆఫీస్ ముందు ధర్నా చేసి, వినతి పత్రాన్ని ఇస్తామని అన్నారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు, సూపర్వైజర్లకు కనీస వేతనం 30 వేల రూపాయలు ఇవ్వాలని, 60 సంవత్సరాల తర్వాత రిటైర్మెంట్ అయితే, రిటైర్మెంట్ బెనిఫిట్ 10 లక్షలు చెల్లించాలని, సూపర్వైజర్లకు నెలకు 3000 రూపాయలు పెట్రోల్ అలవెన్స్ ఇవ్వాలని, ఆదివారం వారాంతపు సెలవు, పండుగ సెలవులు వర్తింప చేయాలని, కార్మికులు చనిపోతే వెంటనే 30 వేల రూపాయలు దహన సంస్కారాలకి ఇవ్వాలని, నాగోల్ సర్కిల్లో ఫిబ్రవరి నెల వేతనం చెల్లించని కార్మికులకు వెంటనే ఆ వేతనం చెల్లించాలని,



ముఖ్యమంత్రి జిహెచ్ఎంసి మున్సిపల్ కార్మికులకు పతి నెల ఒకటో తేదీ నాడే వేతనాలు ఇస్తామని ప్రతి మీటింగ్ లో చెప్పారు, ఆ విషయాన్ని జిహెచ్ఎంసి, ఎం ఎం సి అధికారులు, ముఖ్యమంత్రి మాటలు వినడం లేదని, వారు ఆవేదన వ్యక్తం చేశారు. నేడు ఎం ఎం సి ఆఫీసు ముందు జరిగే ధర్నాకు కార్మికులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని, ధర్నాను విజయవంతం చేయాలని అన్నారు.



## రామోజీరావు వర్ధంతి రోజున ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణి

**శామీర్పేట్, జూన్ 8(జనం సాక్షి ) :** సీనియర్ ఉద్యమ కారులు కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ ఈనాడు పత్రిక వ్యవస్థాపకుడు, ఈనాడు గ్రూపు సంస్థల మాజీ చైర్మన్ రామోజీ రావు రెండో వర్ధంతి ని పురస్కరించుకుని సోమవారం శామీర్ పేట్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అంతకు ముందు అఫ్జల్ ఖాన్ రామోజీ రావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు..రామోజీరావు తనదైన శైలిలో సమాజసేవ చేశారని, యువతకు ప్రతి రంగంలో విజయం సాధించడానికి ప్రేరణ కలిగించే విధంగా జీవితం కొనసాగించారని అన్నారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి తోడ్పడాలని అఫ్జల్ ఖాన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఫ్జల్ ఖాన్ తో పాటు, నాయకులు ఉపాధ్యాయులు,పి నర్సింహా రెడ్డి ఆసుపత్రి వైద్యులు గోపి, మహ్మద్ సమీ, పోచయ్య , ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నెక్నాంపూర్ చెరువుల అభివృద్ధికి కాంగ్రెస్ వినతి




**రాజేంద్రనగర్,జూన్8(జనంసాక్షి) :** 127, 128 డివిజన్ల కాంగ్రెస్ నాయకులు నెక్నాంపూర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులను ప్రారంభించినందుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిసి ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నెక్నాంపూర్ చిన్న చెరువు వద్ద జీహెచ్ఎంసీ చేపట్టిన డ్రైనేజ్ డైవర్షన్ పనుల వివరాలను కమిషనర్కు తెలియజేసి, చిన్న చెరువును కూడా సుందరీకరించాలని విజ్ఞప్తి చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కస్తూరి నరేందర్ తరఫున వినతిపత్రాన్ని అందజేశారు. అలాగే మణికొండ 127వ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు వద్ద ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమణల నుంచి రక్షించి, ఫెన్సింగ్ ఏర్పాటు చేసి తగిన రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జితేందర్, కిరణ్ కుమార్, మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పురుషోత్తం, మైనారిటీ నాయకుడు షేక్ హాజీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో అందిన సమస్యలపై అధికారులు త్వరితగతిన పరిష్కరించండి

### కొంపల్లి డిప్యూటీ కమిషనర్ డి లావణ్య




**నిజాంపేట్ జూన్ 8( జనం సాక్షి) :** సిఎంసి పరిధిలోని కొంపల్లి సర్కిల్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డి. లావణ్య ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ లావణ్య మాట్లాడుతూ ఈరోజు నిర్వహించిన ప్రజావాణిలో పలు సమస్యలపై వినతులు అందజేశారు ప్రధానంగా సాయిబాబా నగర్ ప్రాంతంలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతూ వినతి అందిందని దూలపల్లి ఇండస్ట్రియల్ ఏరియా – – సుభాష్ నగర్ పరిధిలోని 100 అడుగుల రహదారిపై ఉన్న ప్రభుత్వ,ప్రజా భూములకు సంబంధించి జాయింట్ సర్వే నిర్వహించి, సరిహద్దుల నిర్ధారణ ( ఎమ్మార్కేషన్ ) భూముల రక్షణ చర్యలు చేపట్టి, ఆక్రమణలను తొలగించాలని కోరుతూ వినతులు అందజేశారు అనంతరం అధికారులను ఉద్దేశించి కమిషనర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన వినతులను సంబంధిత శాఖలకు పంపించి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ డి. లావణ్య అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో హెచ్ఓడీలు తిరుపతి, డీఈఈ (ఎస్డబ్ల్యూఎం), విరాట్ రాజ్కుమార్, డీఈఈ (మెయింటెనెన్స్), సీహెచ్. వేణు, ఏఎంసీ, ఎ. రవికుమార్, ఏఎంసీ పాల్గొన్నారు.

# తెలంగాణకు కేంద్రం వేల కోట్ల నిధులు ఇచ్చింది

### సీఎం ఆరోపణలు నిరాధారం : వై. శ్రీధర్

**రాజేంద్రనగర్, జూన్8(జనంసాక్షి) :** ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలకు బీజేపీ గోల్కొండ, గోషామహల్ ఇన్చార్జ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్ ఘాటుగా స్పందించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి వేల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం వాటిని గుర్తించకుండా రాజకీయ ఆరోపణలు చేయడం సరికాదని ఆయన విమర్శించారు.సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలుపుతూ తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అందించిన నిధుల వివరాలను ప్రజల ముందుంచారు. గత 45 రోజుల్లోనే గ్రామ పంచాయతీల అభివృద్ధికి రూ.10 వేల కోట్లు, అమృత్ 2.0 పథకానికి రూ.3,849 కోట్లు, జాతీయ రహదారుల విస్తరణకు వేల కోట్ల రూపాయలు, పీఎం ఈ-డ్రైవ్ బస్సుల కోసం రూ.3 వేల కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. జగిత్యాల మంచిర్యాల, ఆర్మూర్ జగిత్యాల, జగిత్యాల-కరీంనగర్ జాతీయ రహదారులతో పాటు వరంగల్-కరీంనగర్ కారిడార్కు కూడా భారీగా నిధులు కేటాయించిందని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి కిషన్రెడ్డి తెలంగాణకు నిధులు రాకుండా అడ్డుకుంటున్నారనే సీఎం వ్యాఖ్యలు పూర్తిగా అసత్యమని అన్నారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి భారీగా నిధులు వస్తున్నప్పటికీ, వాటిని ప్రజలకు వివరించకుండా బీజేపీ నాయకులపై ఆరోపణలు



చేయడం సరి అయినది కాదని, రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర అభివృద్ధికి చెప్పుకోదగ్గ కార్యక్రమాలు చేపట్టలేదని, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు విషయంలోనూ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి బీజేపీ శ్రేణులు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాయని వై. శ్రీధర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ విమర్శలకు బదులుగా ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఆయన సూచించారు.

## ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలి

### ఎంపీడీవో వి.ప్రవీణ్ కుమార్



**శంకర్ పల్లి,జూన్08(జనంసాక్షి) :** మండలంలోని కొండకల్ గ్రామంలో సోమవారం స్వచ్ఛగావ్ సురక్షిత్ జల వాయు అనే కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ శేఖర్ అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ... పరిశుభ్రత, వనమహోత్సవం, వర్షాకాలపు ముందస్తు చర్యలు రోడ్డు భద్రత ఘన వ్యర్థాల నిర్వహణ మొదలగు అంశాల గురించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సీతారాం రెడ్డి, మోకిలా సిఐ శ్రీనివాస్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ సతీష్, ఏపీవో నాగభూషణం, పంచాయతీ కార్యదర్శి రియాజ్, ఏఎన్ఎం ధనలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 32 ఫిర్యాదు



**మల్కాజిగిరి జూన్ 08(జనంసాక్షి) :** మల్కాజిగిరి జోనల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ జాకీయ సుల్తానా నిర్వహించారు. జోనల్ పరిధిలోని వివిధ ప్రాంతాల ప్రజల నుంచి వచ్చిన 32 ఫిర్యాదులను స్వీకరించారు. జోనల్ పరిధిలోని ఐదు సర్కిల్ లలో కీసర 12,మౌలాలి 09,మల్కాజిగిరి 08,అల్వాల్ 03 సర్కిల్ లలో ఫిర్యాదులు అందాయని తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేందుకు ఆయా విభాగాల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూబీడీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీధర్ రావు, ఎస్డబ్ల్యూఎం జోనల్ డిప్యూటీ ఈఈ ప్రశాంతి, సర్కిల్ డిప్యూటీ ఈఈ లౌక్య, టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీనివాసరావు, ఏఎంసీ అజయ్, ఏఎంసీ జోనల్ శ్రావణి, యూసీడీ నిఖిల్ రెడ్డి, ఎలక్ట్రికల్ డిప్యూటీ ఈఈ కవిత, వీఓ సంజయ్, హెల్త్ ఎఫ్ఎస్ఓ కిరణ్ కుమార్, యూసీడీ పుష్పకుమారి, ఏఎంసీ శాంతిప్రియ, గేమ్స్ ఇన్స్పెక్టర్ గాయత్రి తదిత రులు పాల్గొన్నారు.

# గుంతల రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్య సమస్యలపై మాజీ కార్పొరేటర్ ఫిర్యాదు

- ప్రజావాణి కార్యక్రమంలో తీవ్ర ఆవేదన
- ఉప కమిషనర్‌కు వినతిపత్రం సమర్పణ
- త్వరిత పరిష్కారం చేపట్టాలని డిమాండ్



**అల్వాల్, జూన్ 08 (జనంసాక్షి):** అల్వాల్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో గుంతలు పడ్డ రోడ్లు, వీధి దీపాలు వెలగకపోవడం, పారిశుధ్య సమస్యలు తీవ్రరూపం దాల్చడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో భాగంగా ఆమె స్థానిక నాయకులతో కలిసి ఉప కమిషనర్ బోగేశ్వర్లుకు వినతిపత్రం సమర్పించారు.

కొత్త చెరువు కట్ట నుంచి సెలెక్ట్ థియేటర్ వైపు వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బతిని గుంతలమయం కావడం, నాగిరెడ్డి కాలనీ సమీపంలోని ప్రధాన రహదారి పరిస్థితి దారుణంగా ఉండడం వల్ల వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శాంతి శ్రీనివాస్ రెడ్డి వివరించారు. లయోలా కాలేజ్ పరిసరాలు, రాజీవ్ బలహీన వర్గాల కాలనీల్లో వీధి దీపాలు వెలగకపోవడం వల్ల రాత్రి వేళల్లో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. ఎంఈఎస్ కాలనీలో పారిశుధ్య నిర్వహణ పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ధరణి కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల కూడా సమస్యలు తీవ్రమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని, ముఖ్యంగా కొత్త పైప్‌లైన్ ఏర్పాటు, వీధి దీపాలు, రోడ్ల మరమ్మతులు, పారిశుధ్య నిర్వహణపై తగిన చర్యలు చేపట్టాలని ఉప కమిషనర్ బోగేశ్వర్లుకు వినతిపత్రంలో కోరారు. ఈ వినతిపై సానుకూలంగా స్పందించిన ఉప కమిషనర్ బోగేశ్వర్లు సమస్యలు ఉన్న ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రేమ్, సాజిద్, లింగారెడ్డి, మహేందర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగ ఓట్లతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

ఈ సమావేశానికి మొయినాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించారు. సబితా ఇంద్రారెడ్డి పార్టీ శ్రేణులకు సభ్యత్వ నమోదు, ఈ నెల 25 నుంచి ప్రారంభమయ్యే ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) సర్వేపై పలు ముఖ్య సూచనలు చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో దొంగ ఓట్లతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ డబ్బు పంపిణీ, అధికార బలంతో గెలిచిందని విమర్శించారు.

**కష్టపడి పని చేసిన నాయకులకు న్యాయం**

పార్టీలో కష్టపడి పని చేసిన సీనియర్ నాయకులను విస్మరించి, పైకి వచ్చిన ప్యారాచూట్ నాయకులకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గత 15 సంవత్సరాలుగా కష్టనష్టాలు భరిస్తూ, సొంత డబ్బులు ఖర్చు చేసి పార్టీని బలోపేతం చేసిన నాయకులకు గుర్తింపు లభించకపోవడం విచారకరమన్నారు. త్వరలోనే పార్టీ నూతన కమిటీలు ఏర్పాటు చేస్తామని, కష్టపడి పని చేసిన వారికి సముచిత స్థానం ఇస్తామని హామీ ఇచ్చారు.

**బోగస్ ఓట్ల తొలగింపుపై ప్రత్యేక దృష్టి**

వచ్చే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో అభ్యర్థులు ఇప్పటినుంచే ప్రజల్లోకి వెళ్లి సమస్యలు తెలుసుకోవాలని సూచించారు. బీఎల్ఓలు సహకరించకపోతే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయాలని, ప్రతి బూత్‌లో బోగస్ ఓట్లను తొలగించాలని పిలుపునిచ్చారు. క్రియాశీల సభ్యత్వం కోసం రూ.50 చెల్లించి సభ్యులను నమోదు చేయాలన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో దొంగ ఓట్లతో కాంగ్రెస్ గెలిచిన విషయం గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చే సమయం దగ్గరపడుతోందని, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ మళ్లీ సుస్థిరత్వం వైపు అడుగులు వేస్తుందని సబితా ఇంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సమన్వయ కమిటీ ఇన్‌చార్జ్ రాంబాబు, సీనియర్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, కృష్ణారెడ్డి, దేశమల్ల ఆంజనేయులు, మొయినాబాద్ మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్...

**శేరిలింగంపల్లి/ హైదరాబాద్, జూన్ 08 (జనంసాక్షి) :** ఈ క్రమంలో 530 కోట్ల రూపాయల ప్రభుత్వ నిధుల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన మియాపూర్ ఆల్విన్ చౌరస్తా ఫ్లైఓవర్ నిర్మాణపు పనులకు, 308 కోట్ల రూపాయల నిధులతో నిర్మించ తలపెట్టిన లింగంపల్లి ఆర్ఓబి ఫ్లైఓవర్ నిర్మాణం పనులకు, మియాపూర్ పరిధిలో 10 ఎకరాల స్థలంలో 200 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణపు పనులకు, మాదాపూర్ పరిధి ఖానం మెట్ పరిధిలో 161 కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులతో నిర్మించ తలపెట్టిన హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయ భవన నిర్మాణపు పనులకు, 14.4 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో మాదాపూర్ మరియు నానక్ రామ్ గూడ లో ఉద్యోగ మహిళా వసతి గృహ నిర్మాణపు పనులకు ముఖ్య మంత్రి మంత్రులు అతిథులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం దేశంలోనే శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతమని, ఇక్కడ ఐటీ కారిడార్, పారిశ్రామిక వ్యవస్థ లతో ఉద్యోగ, ఉపాధి రంగాలకు కొదువ లేదన్నారు. హైదరాబాద్ మహానగరానికి అత్యంత కీలకమైన ప్రాంతాలలో శేరిలింగంపల్లి ఒకటి అని, తనకు కూడా శేరిలింగంపల్లి అంటే అభిమానమేనన్నారు. ఎంతో దూరదృష్టితో నాటి ముఖ్యమంత్రులు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం, సైబర్ టవర్, ఫ్లై ఓవర్ నిర్మాణాలు, రింగ్ రోడ్డులు ఇతర కీలక మౌలిక సదుపాయాలకు పునాది వేసి అభివృద్ధి పరచడం ద్వారా నేడు తెలంగాణ రాష్ట్రం భారతదేశంలోనే అభివృద్ధి పరంగా మొదటి స్థానంలో ఉందని ముఖ్యమంత్రి అన్నారు. శేరిలింగంపల్లి, కూకట్పల్లి, కుత్బుల్లాపూర్ నియోజక వర్గాలు కలిపి దాదాపు పది అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పడే అవకాశం ఉందని, ప్రజాజీవనంలో ముందున్న వారికి తప్పకుండా కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం కల్పించి ఎమ్మెల్యే టికెట్లను అందిస్తుందని, ఇది తన భరోసాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. బిజెపి నుండి కిషన్ రెడ్డి, బిఆర్ఎస్ నుండి కెసిఆర్ రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడానికి కుటిల యత్నం చేస్తున్నారని, ఇది ఎంతవరకు సమంజసం అన్నారు. సీనియర్ రాజకీయ నేతలుగా వారి సలహాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడాలని, తెర వెనుక బూతులు తోడడం వారికే నష్టమని హెచ్చరించారు.

రంగారెడ్డి జిల్లాకు ఎంతో సృజనాత్మకత కలిగిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఉండడం హర్షించదగ్గ విషయమని, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ నిరంతరం జనజీవన స్రవంతిలో తనదైన శైలిలో ప్రజాసేవను కొనసాగిస్తూ ముందుకు సాగుతున్న ప్రజానేత అని కొనియాడారు. ప్రస్తుతం శంకుస్థాపన గావించిన పనులను ఆరు నెలలలోపు ఒక కొలిక్కి తీసుకొని వస్తే శేరిలింగంపల్లి కోసం అడిగిన ప్రతి అభివృద్ధి పనిని ప్రత్యేకంగా కేటాయించే బాధ్యత తనదేనని ముఖ్యమంత్రి భరోసాను వ్యక్తం చేశారు. రానున్న 24 నెలలు రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో కీలకమని, రోజుకి 18 గంటలు పనిచేయడం ద్వారా రాష్ట్ర అభివృద్ధిని ముందు వరసలో నిలిపి చివరి ఆరు నెల కాలంలో రాష్ట్రానికి చేసిన అభివృద్ధిని చూపిస్తూ కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎన్నికల కోసం ప్రజల వద్దకు వస్తామని ముఖ్యమంత్రి తెలియజేశారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ ప్రభుత్వం కోసం ఆలోచించాలని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేద బడుగు బలహీన వర్గాలకు నిజమైన అభివృద్ధి ఫలాలు అందుతాయని రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు బండి రమేష్, జేరిపేటి జైపాల్, సిఎంసి కమిషనర్ సృజన, శేరిలింగంపల్లి జెడ్ సి నారాయణ్ అమిత్, కార్పొరేటర్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్చార్జి వాలిదాసు జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనికేషన్ వ్యవస్థల అభివృద్ధిలో యాంటెన్నా టెక్నాలజీల పాత్ర కీలకం

- ఉస్మానియా యూనివర్సిటీలో అంతర్జాతీయ సదస్సు ప్రారంభం
- 6జీ, అధునాతన యాంటెన్నా రూపకల్పనపై ప్రముఖుల ఉపన్యాసాలు

సికింద్రాబాద్, జూన్ 08 (జనంసాక్షి): కమ్యూనికేషన్ వ్యవస్థల అభివృద్ధిలో యాంటెన్నా టెక్నాలజీల పాత్ర అత్యంత కీలకమని ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ పేర్కొన్నారు. ఆధునిక కమ్యూనికేషన్ వ్యవస్థలు, 6జీ సాంకేతికతలు, అధునాతన యాంటెన్నా రూపకల్పన అంశాలపై ఉస్మానియా యూనివర్సిటీలో సోమవారం అంతర్జాతీయ సదస్సు ఘనంగా ప్రారంభమైంది. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసీఈ) విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ రెండు రోజుల వర్క్‌షాప్‌కు దేశవిదేశాల నుంచి ప్రముఖ శాస్త్రవేత్తలు, పరిశోధకులు హాజరయ్యారు. "యాంటెన్నా టెక్నాలజీ షేపింగ్ ది మోడర్న్-డే కమ్యూనికేషన్ సిస్టమ్స్" అనే అంశంపై జరిగిన ఈ సదస్సును ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆధునిక కమ్యూనికేషన్ వ్యవస్థల అభివృద్ధిలో యాంటెన్నా టెక్నాలజీల పాత్ర కీలకమని, అంతర్జాతీయ నిపుణులతో విద్యార్థులు, పరిశోధకులు నేరుగా మమేకమయ్యే అవకాశం విశ్వవిద్యాలయానికి గర్వకారణమని అన్నారు.

అమెరికాకు చెందిన డాక్టర్ సుధాకర్ రావు, డాక్టర్ హోవోక్సిన్, ప్రొఫెసర్ సతీష్ శర్మ, ఇటలీకి చెందిన డాక్టర్ ఫ్రాన్సెస్కోపి. ఆంద్రియుల్లి, ఆస్ట్రేలియాకు చెందిన డాక్టర్ క్రిస్టోఫ్ ఫుమెక్స్, డాక్టర్ నెల్సన్ జె.జి. ఫోన్సెకా, కెనడాకు చెందిన డాక్టర్ జవాద్ వై. సిద్దిఖీ తదితర అంతర్జాతీయ నిపుణులు సదస్సులో పాల్గొని తాజా పరిశోధనా ధోరణులపై ఉపన్యాసాలు అందించారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. చంద్రశేఖర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. మంగు, ఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ పి. నవీన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సదస్సు విద్యార్థులు, పరిశోధకులకు అపూర్వ అవకాశాలను కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తమైంది.

# పోక్సో కేసులో నిందితుడికి 10 సంవత్సరాల కఠిన జైలు శిక్ష



**హయత్‌నగర్, జూన్ 08 (జనంసాక్షి):** హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2019లో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది ఎల్.బీ.నగర్ ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు. మేఘావత్ శ్రీకాంత్ (25) అనే బస్సు డ్రైవర్ ఓ మైనర్ బాలికను మోసపూరితంగా నమ్మించి లైంగికంగా దుర్వినియోగం చేసిన కేసులో ఈ తీర్పు వెలువడింది. 2019లో క్రైం నెం.638/2019 కింద సెక్షన్లు 417, 376 ఐపీసీ, పోక్సో చట్టం సెక్షన్-4 కింద నమోదైన ఈ కేసులో వైద్య ఆధారాలు, బాధితురాలి వాంగ్మూలం, ఇతర సాక్ష్యాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడికి 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.6,000 జరిమానా విధించింది. అలాగే బాధితురాలికి రూ. 1,00,000 పరిహారం మంజూరు చేసింది.

హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. సతీష్ కుమార్ (ప్రస్తుతం ఇంటెలిజెన్స్ విభాగంలో విధులు) సమర్థవంతమైన దర్యాప్తు చేసి పటిష్ట సాక్ష్యాలను సేకరించడం ఈ శిక్షకు దారితీసింది. ఈ సందర్భంగా హయత్‌నగర్ ఎస్‌హెచ్ఓ పి. నాగరాజు గౌడ్ మాట్లాడుతూ మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలపై పోలీస్ శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందని, పోక్సో కేసుల్లో నిందితులకు తప్పకుండా శిక్ష పడుతుందని స్పష్టం చేశారు. ఈ కేసులో ప్రభుత్వ తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు బి. సునీత, పి. సత్యనారాయణ, కోర్టు సిబ్బంది సమన్వయంతో పని చేసి న్యాయం అందించారు. చిన్నారుల భద్రత, మహిళల రక్షణకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని ఎస్‌హెచ్ఓ పునరుద్ఘాటించారు.

# ధరణి, మల్లికార్జున నగర్ కాలనీల్లో తాగునీటి కష్టాలు





- పైప్‌లైన్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి
- ఉప్పల్ జోన్ హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ ఈడీ పంకజ్‌కు వినతి

**బోడుప్పల్, జూన్ 08 (జనంసాక్షి):** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ధరణి కాలనీ, మల్లికార్జున నగర్ కాలనీల్లో నెలకొన్న తాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఉప్పల్ జోన్ హెచ్ఎం డబ్ల్యుఎస్ఎస్బీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజ్‌కు వినతిపత్రం అందజేశారు. ధరణి కాలనీలో పలు ప్రాంతాల్లో నీటి పైప్‌లైన్ సౌకర్యం లేకపోవడం, మరికొన్ని చోట్ల సరిపడా నీటి సరఫరా జరగకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తుంగతుర్తి రవి తెలిపారు. నూతన నీటి పైప్‌లైన్ ఏర్పాటు చేసి తాగునీటి సరఫరా సామర్థ్యాన్ని పెంచాలని, మల్లికార్జున నగర్‌లో రోడ్ నంబర్ 1 నుంచి 6 వరకు 150 మిల్లీమీటర్ల డి.ఐ. వాటర్ సప్లై పైప్‌లైన్ ఏర్పాటు చేసి జంక్షన్లు కల్పించాలని వినతిపత్రంలో కోరారు. ధరణి కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ వినతిపై స్పందించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజ్ సంబంధిత ప్రతిపాదనలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జంగా చారి, అంజిరెడ్డి, చింతం చంద్రశేఖర్, భీమిడి శ్రీనివాసరెడ్డి, గోపిరెడ్డి

# ప్రైవేట్ చదువులు వద్దు.. ప్రభుత్వ చదువులు ముద్దు

- ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య, విలువలు
- విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ప్రభుత్వ పాఠశాలలు
- గ్రామ సర్పంచ్ కోలి వెంకటేశ్వర్ విజ్ఞప్తి



**ధారూర్, జూన్ 08 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన, గుణాత్మకమైన, సంస్కారవంతమైన విద్య అందుతోందని, విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను కూడా బోధిస్తున్నారని గ్రామ సర్పంచ్ కోలి వెంకటేశ్వర్ అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి వారి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు విశాలమైన క్రీడా మైదానం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, మధ్యాహ్న భోజనం, ఏఐ సాంకేతిక విద్య శిక్షణ, వృత్తి విద్య సర్టిఫికెట్ కోర్సులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, రెండు జతల యూనిఫాములు వంటి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.

వర్షాకాలం సన్నద్ధతపై సూచనలు

వర్షాకాలం మొదలవుతున్న సందర్భంగా గ్రామంలో మురుగు కాలువలు శుభ్రంగా ఉంచాలని, తాగునీరు వేడి చేసి చల్లార్చి తాగాలని, చెత్తను పొడి–తడి విభజించాలని సర్పంచ్ సూచించారు. గ్రామంలో 32 సింగిల్ ఫేస్ మోటార్లు ఉన్నాయని, నీటి సమస్య లేదని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, వేడి చల్లార్చిన నీళ్లు తాగాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ సభలో ధారూర్ ఎస్ఐ సున్నం రాఘవేందర్ మాట్లాడుతూ చట్టానికి ఎవరూ అతీతులు కాదని, సమస్యలైతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, మహిళలు, చిన్నారుల రక్షణ కోసం 100, 1098, 112 డయల్ చేయాలని సూచించారు. సెల్‌ఫోన్ వాడకం మితంగా ఉంచాలని, చిన్నపిల్లలకు దూరంగా ఉంచాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాదరి సంగీత, గ్రామ స్పెషల్ అధికారి రత్న ప్రసాద్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రమేష్, అశోక్, మిషన్ భగీరథ ఏఈ, లైన్‌మెన్ వెంకటరాములు, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ కుమార్, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణికి 121 ఫిర్యాదులు

**ఇబ్రహీంపట్నం, జూన్ 8 (జనం సాక్షి) :** రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 121 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజల నుంచి అందిన వినతులు, ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు సమీక్షించి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన 27 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించిన 94 దరఖాస్తులు అందగా, మొత్తం 121 ఫిర్యాదులు నమోదయ్యాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అనంత రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

### కుతుబుద్దీనగూడ సర్పంచ్ పాషా



**మొయినాబాద్, జూన్ 08, జనంసాక్షి:** ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని కుతుబుద్దీన్గూడ సర్పంచ్ పాషా అన్నారు. సోమవారం మండల పరిధిలోని కుతుబుద్దీన్గూడ గ్రామంలో పరిసరాల పరిశుభ్రతపై గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ స్వచ్ఛభారత్లో భాగంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా అవగాహన పెంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఇళ్లల్లోని చెత్తను ప్రభుత్వం సూచిస్తున్న విధంగా నాలుగు విధాలా వేరు చేసి గ్రామ పంచాయతీ ద్వారా సేకరిస్తున్న చెత్త బండిలో వేయాలని సూచించారు. ఇళ్లల్లో మిగిలిన వ్యర్థ పదార్థాలను ఇంటి పక్కనే, ఇంటి ముందు, ఇళ్ల సందుల్లో వేయడం వల్ల కుల్లిపోయి ఈగలు, దోమలు స్వైర విహారం చేసి రోగాలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ప్రజలందరూ సహకరిస్తు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుతుబుద్దీన్గూడ ప్రత్యేక అధికారి భూపాల్, పంచాయతీ కార్యదర్శి ఎల్లయ్య, ఉపసర్పంచ్ ఆలూరి రవీందర్, వార్డు సభ్యులు కె. ఈశ్వర్, సలాం, మైముద్దీన్, జీపీవో అధికారి మనీలా తదితరులు పాల్గొన్నారు.

### అత్యంత నిరుపేద కుటుంబాల ఆర్థిక అభివృద్ధి కోసం

# వివిధ జీవనోపాధి యూనిట్లు పంపిణీ

**కొడంగల్ ,జూన్ 08 (జనం సాక్షి):**

కోడంగల్ మండలం రుద్రారం గ్రామంలో ముందుగా గ్రామ సభ నిర్వహించారు. టీజీఐఎల్పీ పైలెట్ ప్రోగ్రాం కింద అత్యంత నిరుపేద కుటుంబాల ఆర్థిక అభివృద్ధి కోసం వివిధ జీవనోపాధి యూనిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడ స్పెషల్ ఆఫీసర్ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో 18 మంది లబ్ధిదారులకు టిఫిన్ సెంటర్లు, కిరాణా దుకాణాలు, పంచర్ షాపులు, మేకల పెంపకం తదితర జీవనోపాధి యూనిట్లను పంపిణీ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యూనిట్లు లబ్ధిదారుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించనున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కోడంగల్ మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్,మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్బాయి గౌడ్, గ్రామ సర్పంచ్ ఎల్లప్ప డిఆర్డిఏ,డిపిఎం శేఖర్, కొడంగల్ ఏపిఎం గోపాల్, టీజీఐఎల్పి



జిల్లా కోఆర్డినేటర్ రవికుమార్, మండల కోఆర్డినేటర్ భూపతి,మండల సమాఖ్య అధ్యక్షురాలు అంజమ్మ, కార్యదర్శి మాసనమ్మ ,కోశాధికారి సత్యమ్మ,సీసీలు బసంత్ కుమార్, ఆర్.రాములు, కోచ్‌లు, వివోఏ లు గౌరమ్మ , నజీర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమకు అందించిన జీవనోపాధి అవకాశాల పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, తమ కుటుంబాల ఆర్థిక పురోగతికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని తెలిపారు.

# చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవు

అక్కడ అరవింద్ సింగ్, సుర్జిత్ సింగ్, మేరాజ్, జగదీష్ సింగ్, హరిప్రీత్ సింగ్, సమర్జిత్ సింగ్, ఉపేందర్ సింగ్, చరణ్ సింగ్, బల్వేందర్ సింగ్ తదితరులు పబ్లిక్ న్యూసెన్స్ చేస్తూ స్థానికులను భయభ్రాంతులను చేస్తుండడం కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నలుగురిపై గతంలో కూడా క్రిమినల్ కేసులు నమోదైనట్లు తేలింది. డిసిపి సి.హెచ్. శ్రీనివాస్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ చట్టాన్ని చేతిలోకి తీసుకుని అసాంఘిక చర్యలకు పాల్పడేవారిని ఎవరినైనా వదలకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భూ వివాదాల పేరుతో బలప్రయోగం, బెదిరింపులు, శాంతి భద్రతలకు ఇబ్బంది కలిగించే ప్రయత్నాలు చేస్తే ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. గచ్చిబౌలి పోలీసులు సమయానికి స్పందించి అరాచక శక్తులను అదుపులోకి తీసుకోవడం ప్రజల్లో భరోసా కలిగించింది.

# ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం.

### బంట్వారం గ్రామ సర్పంచ్ మల్లేశం

**బంట్వారం జూన్ 7 (జనం సాక్షి) :** ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పర్యావరణాన్ని పరిరక్షించడం కోసం మొక్కను నాటే విధంగా అందరి పాత్ర కీలకంగా ఉండాలని బంట్వారం సర్పంచ్ డీ. మల్లేశం అన్నారు. శుక్రవారం పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామంలోని హనుమాన్ మందిర్ సమీపంలో పంచాయతీ కార్యదర్శి శ్రావణితో కలిసి గ్రామస్తులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంటల ఉత్పాదక అధిక రాబడి కోసం భూమిలో అనేక క్రిమిసంహారక మందులు వాడవద్దని అన్నారు. పొలాలలో గడ్డి ని తొలగించే చర్యలలో భాగంగా అగ్నికి అహుతి చేస్తే, భూమిలో ఉన్న సారం, పంట ఉత్పదక శక్తి పూర్తిగా నశిస్తుందని, రైతులు దీని ద్వారా నష్టాన్ని చవి చూడాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వం అనుమతించిన ఎరువులనూ, విత్తనాలను ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పొలాల చుట్టూ మొక్కలు నాటాలని, దీంతో వర్షాలు బాగా పడతా యాన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు వార్డు సభ్యులు, గ్రామ రైతులు, మహిళా రైతు కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# మండలానికి 22 క్వింటాళ్ల ఉచిత కంది విత్తనాలు

### మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్

మర్పల్లి జూన్ 08 (జనం సాక్షి) వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలానికి 2026 వానకాలానికి గాను 22 క్వింటాళ్ల ఉచిత కంది విత్తనాలు ను ప్రభుత్వం పంపిన విత్తనాలు రైతులకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని కావలసిన రైతులు పట్టా పాస్ బుక్, ఆధార్ జిరాక్స్ కాఫీలు తీసుకొని ఏఈఓ లను సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఒక రైతుకు ఒక బ్యాగ్ మాత్రమే ఇస్తామని, ఒక బ్యాగ్ 4 కిలోలు ఉంటుందన్నారు. ఈ కంది విత్తనాలు మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం లో ఉన్నాయని ఆసక్తి గల రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# ఎన్యుమరేటర్లకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గౌరవ వేతనం అందజేయాలి

### తపస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బకారం మల్లయ్య



**బొంరాస్ పేట,జూన్ 8(జనం సాక్షి):** జనగణనలో పాల్గొన్న ఎన్యుమరెటర్లకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గౌరవ వేతనం,ధృవీకరణ పత్రం అందజేయాలని తపస్ వికారాబాద్ జిల్లా గౌరవాధ్యక్షులు బకారం మల్లయ్య అన్నారు.సోమవారం సూపర్వైజర్ ప్రశాంత్ కుమార్ కు మే 13 నుండి ప్రారంభమైన జనగణన ఇంటింటి సర్వేకు సంబంధించి జనగణన మ్యాపులను అందజేశారు.మండల వ్యాప్తంగా 100 బ్లాక్ లుగా విభజించి 65 మంది ఎన్యుమరేటర్లు,10 మంది సూపర్వైజర్లు,సర్వేలో పాల్గొనడం జరిగిందన్నారు.కేంద్రం ఇచ్చిన జూన్ 9వ తేదీ గడువు కంటే ముందుగానే సమర్పించడం జరిగిందన్నారు.

# టీపీసీసీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్‌గా పోలమోని రామకృష్ణ యాదవ్ నియామకం



**యాచారం, జూన్ 8(జనం సాక్షి)** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశాల ప్రకారం టీపీసీసీ అధికార ప్రతినిధుల ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక ప్రక్రియ కోసం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్‌గా యాచారం మండలం, అయ్యవారిగూడ గ్రామానికి చెందిన పోలమోని రామకృష్ణ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ.. తన నియామకానికి ప్రత్యేకంగా కృషి చేసిన పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి మరియు యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లులకు తన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు.